ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు – ప్రభుత్వ సహాయ కార్యదర్శులు సాధారణ పూల్ - విభాగాధికారులు తాత్కాలిక ప్రాతిపదికన ప్రభుత్వ సహాయ కార్యదర్శిలుగా పదోన్నతి - బదిలీలు మరియు నియామకాలు - ఉత్తర్వులు – జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య:1731 తేదీ: 07.08.2018

క్రింది వాటిని పరిశీలించండి.

1. జీ.ఓ. ఆర్ టి సంఖ్య.1448, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 03.07.2018.
2. జీ.ఓ. ఎం.ఎస్. సంఖ్య.1613, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 24.07.2018.

-0-

ఉత్తర్వు:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సబార్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 లో నిబంధన 10 (ఎ) ప్రకారం, దిగువ తెలుపబడిన విభాగాధికారులను ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవికి తక్షణం బదిలీ ద్వారా తాత్కాలికంగా ఈ క్రింద సవరించిన వేతన చెల్లింపు స్థాయి 2015 వేతన శ్రేణి రూ . 46060-1270-49870-1360-53950-1460-58330-1560-63010-1660-67990-1760-73270-1880-78910-2020-84970-2160-91450-2330-98440 ప్రకారం నియమించడమైనది. ఈ నియామకం పూర్తిగా తాత్కాలికం మరియు ఎటువంటి నోటీసులు మరియు కారణాలు లేకుండా, ఏ సమయంలోనైనా వారిని పై పదవి నుండి తిరిగి విభాగాధికారులుగా నియమించే అధికారం ప్రభుత్వానికి కలదు.

క్రమ సంఖ్య	విభాగాధికారి పేరు శ్రీ/ శ్రీమతి	ప్రస్తుతం పని చేస్తున్న శాఖ	పదోన్నతి మీద కేటాయించిన శాఖ
1	ఎ. మల్లికార్జున రావు	రెవిన్యూ శాఖ	సాధారణ పరిపాలన శాఖ
2	కె. వెంకట సత్య సాయిబాబా	రెవిన్యూ శాఖ	వ్యవసాయ మరియు సహకార శాఖ
3	కె.ఆర్. వి. ఎస్. జి. మాధవి లత	వ్యవసాయ మరియు సహకార శాఖ	హోమ్ శాఖ
4	ఎన్. శాంతిశ్రీ	జలవనరులు శాఖ	రియల్ టైం గవర్నెన్స్ శాఖ

2. పైన తెలిపిన పదోన్నతి తాత్కాలికమైనది మరియు గౌరవ భారత సర్వోన్నత న్యాయస్థానం , గౌరవ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, గౌరవ ట్రిబ్యునల్ వారి యొక్క తీర్పుల ఫలితానికి అనుగుణంగా సహాయ విభాగాధికారి సీనియారిటీ పునఃపరిశీలనకు లోబడి ఉంటుంది.

3. పేరా (1)లో ప్రభుత్వ సహాయ కార్యదర్శి గా పదోన్నతి పొందిన విభాగాధికార్లు ప్రభుత్వ ఉత్తర్వులు అందిన 15 రోజుల నిర్దిష్ట కాల వ్యవధిలోపు ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవిలో చేరాలి 15 .రోజుల నిర్దిష్ట కాల వ్యవధిలోపు పదోన్నతి పొందిన పదవిలో చేరకపోయిన లేదా సెలవుపై కొనసాగడం ద్వారా పదవిలో చేరటం తప్పించుకొన్నట్లైతే , అధికారి నియామకం దానంతటది రద్దు చేయబడుతుంది మరియు అభ్యర్థి యొక్క పేరు ఆమోదించిన అభ్యర్థుల జాబితా నుండి తొలగింపబడుతుంది. జి.ఓ.ఎం.ఎస్. సంఖ్య ,145సాధారణ పరిపాలన (సేవలు-డి) శాఖ, తేది:15.06.2004 నిబంధనల ప్రకారం ప్రస్తుత ప్యానెల్ లో ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవి కి నియామక హక్కు కోల్పోతారు.

(త్రిప్పిచూడుము)

4. పై పదోన్నతులు మరియు నియామకాలు ఉత్తర్వులకు అనుగుణముగా, ఈ క్రింది బదిలీలు మరియు నియామకాలు జారీచేయబడినవి.

(i) పైన నిర్దేశం రెండులో తెలుపబడిన ప్రభుత్వ ఉత్తర్వులను పాక్షికంగా సవరిస్తూ, సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖలో పనిచేయుచున్న శ్రీ పి. వి. హరిబాబు, విభాగాధికారిను ప్రభుత్వ సహాయ కార్యదర్శిగా పదోన్నతి మీద అదే శాఖలో ఉంచడమైనది.

(ii) శ్రీ పి . సి. లక్ష్మి రెడ్డి, ప్రభుత్వ సహాయ కార్యదర్శి, రియల్ టైం గవర్నెన్స్ శాఖ నుండి సాంఘిక సంక్షేమ (గిరిజన సంక్షేమం) శాఖ లో ఇప్పటికే ఖాళీగా ఉన్న ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవికి బదిలీ చేయడమైనది.

5. పై ఉత్తర్వులకు అనుగుణంగా సంబంధిత శాఖలు తగు చర్యలు తీసుకోగలరు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

చిరునామా:

సంబంధిత అధికారులు

సంబంధిత శాఖలు

సాధారణ పరిపాలన(ఎస్.యూ.1 / ఎస్.సి. డి) శాఖ

చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఇబ్రహీంపట్నం విజయవాడ.

సహాయ చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము శాఖ, వెలగపూడి.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత సిబ్బంది

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వ్యక్తిగత సిబ్బంది

ఎస్.ఎఫ./ ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి).